News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :12 | ఖమ్మం | ఆదివారం మార్చి 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## ఇసుక అక్రమ రవాణాపై
# ఉక్కుపాదం..
### ఇక నుంచి సరఫరా ఇలాగే చేయాలి

- హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలి: రేవంత్ రెడ్డి
- ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేయాలన్న ముఖ్యమంత్రి
- క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచన




ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. "నిర్మాణరంగ సంస్థలకు

వివరాలు 2లో..



# నామినేటెడ్ జాతర!



### సీఎం ప్రకటనతో జిల్లాల్లో మొదలైన సందడి

- స్థానిక ఎమ్మెల్యేల వద్దకు ఆశావహుల క్యూ
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్టులకు డిమాండ్
- దేవాలయ కమిటీల కోసం ప్రయత్నాలు స్టార్ట్
- గ్రంథాలయ, వక్ఫ్, ఆత్మ కమిటీలకు కూడా..
- ఈ పోస్టులు భర్తీ చేశాకే లోకల్ బాడీ ఎన్నికలకు..

వివరాలు 2లో..



## రెచ్చిపోతున్న రష్యా ఉక్రెయిన్ పై మరోసారి దండయాత్ర : 2 గ్రామాలు స్వాధీనం



అమెరికా.. ఉక్రెయిన్ అధ్యక్షులు ట్రంప్, జెలెన్ స్కీ చర్చలు విఫలం అయిన తర్వాత రష్యా తన ప్రతాపం చూపిస్తోంది. ఇదే అదునుగా ఉక్రెయిన్ పై మరోసారి దండయాత్ర చేస్తోంది. రెచ్చిపోయి విరుచుకుపడుతుంది. 12 గంటల సమయంలోనే 154 డ్రోన్ మిస్సైల్స్ ప్రయోగించింది. ఉక్రెయిన్ లోని

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు



- ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి
- పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు
- ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ
- తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో చర్యలు

వివరాలు 2లో..

# పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి

- మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట
- 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని సవరణ ఉత్తర్వులు జారీ
- మరోవైపు బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరణ
- తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా




తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థానం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన

వివరాలు 2లో..

# హైకోర్టు, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి టెండర్లు

- రాజధాని అమరావతి పనుల్లో మరో ముందడుగు
- రెండు భవనాలకు రూ.1,816 కోట్ల అంచనా వ్యయం
- వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో భారీగా పెరిగిన ఖర్చు



రాజధాని నిర్మాణంపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం.. కీలక భవనాల నిర్మాణానికి మరో ముందడుగు వేసింది. హైకోర్టు, అసెంబ్లీ శాశ్వత భవనాల నిర్మాణాలకు సీఆర్డీఏ టెండర్లు ఆహ్వానించింది. రూ.768 కోట్ల అంచనాతో శాసనసభ, రూ.1,048 కోట్ల అంచనాతో హైకోర్టు భవనాలు నిర్మించేందుకు ఏజెన్సీల నుంచి శనివారం బిడ్లు పిలిచారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్ల దాఖలుకు గడువు ఇచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్‌ను తెరవనున్నారు. అనంతరం ఫైనాన్షియల్ బిడ్లను తెరిచి, అర్హతలను పరిశీలించి.. ఏజెన్సీలను ఖరారు చేయనున్నారు. అసెంబ్లీ భవనం విభిన్నంగా ఉండటంతో గుత్తేదారుల కోరిక మేరకు ఫోస్టర్స్ సంస్థతో ఇటీవల సీఆర్డీఏ వర్క్‌షాప్ నిర్వహించింది. భవనం ఆకృతులు, నిర్మాణ శైలిపై అవగాహన కల్పించింది.

వివరాలు 2లో..

# గుండె నొప్పి అంటూ పోసాని డ్రామా..



- పోసానికి అన్ని వైద్య పరీక్షలు చేయించాం... ఆయన డ్రామా ఆడారు: రైల్వేకోడూరు రూరల్ సీఐ
- పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవన్న సీఐ వెంకటేశ్వర్లు
- ఆరోగ్య సమస్యలు లేవని కడప రిమ్స్ వైద్యులు ధ్రువీకరించినట్లు వెల్లడి
- పోసాని పూర్తి ఫిట్‌గా ఉన్నాడన్న సీఐ వెంకటేశ్వర్లు

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల
# ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని విమర్శించిన కేటీఆర్
- నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాలకు పూర్తి న్యాయం చేశారన్న కేటీఆర్

వివరాలు 2లో..



# ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు


- ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంపు
- ఆశా కార్యకర్తలందరికీ ప్రయోజనం చేకూర్చేలా గ్రాట్యుటీ చెల్లింపు
- ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయిం
- ఇకపై మొదటి 2 ప్రసవాలకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు

వివరాలు 2లో..



## యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- మార్చి 11వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు
- ఆలయ గోపురానికి బంగారు తాపడం అనంతరం మొదటి బ్రహ్మోత్సవాలు
- గర్భాలయంలోని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు



వివరాలు 2లో..

## యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉంది

- ఈ నెల 14న పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జనసేన పార్టీ హైకమాండ్
- జనసేన ఆవిర్భావ సభ కమిటీలతో సమావేశమైన పీఏసీ చైర్మన్ నాదెండ్ల



వివరాలు 2లో..

# నామినేటెడ్ జాతర: సీఎం ప్రకటనతో జిల్లాల్లో మొదలైన సందడి

హైదరాబాద్: నామినేటెడ్ పోస్టులను ఈ నెల 10 లోగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జిల్లాల్లో సందడి మొదలైంది. ఖాళీగా ఉన్న రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులతో పాటు జిల్లా స్థాయి పదవులనూ భర్తీ చేయనున్నారు. సీఎం ప్రకటనతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదవులు ఆశిస్తున్న వారు ఎమ్మెల్యేల వద్దకు క్యూ కడుతున్నారు. జిల్లాల్లో మార్కెట్ కమిటీ పాలక వర్గాలు, దేవాలయాల కమిటీలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, డైరెక్టర్ పదవులు ఉంటాయి. వీటితోపాటు వక్ఫ్ బోర్డు జిల్లా పాలక వర్గాలు, ఆత్మ కమిటీలు, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీల పాలక వర్గాలను నామినేషన్ పద్ధతిలో భర్తీ చేసుకునే అవకాశం ఉంది. దీంతో ద్వితీయ శ్రేణి నాయకులు స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల వద్దకు క్యూ కడుతున్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి నిన్న జరిగిన సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సారి పదవుల కేటాయింపు ఆసక్తికరంగా మారింది. నామినేటెడ్ పదవులు పొందిన వాళ్లు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సి ఉంటుంది.

లా సత్తా ఉన్న వారికే పదవులు దక్కే అవకాశం ఉందనే టాక్ ఉంది. ఎంపిక కూడా చాలా జాగ్రత్తగా సామాజిక సమీకరణాలు అంచనా వేస్తూ ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జిల్లాల స్థాయిలో జరగబోయే నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రాధాన్యం ఏర్పడింది

## ఇసుక అక్రమ రవాణాపై

# ఉక్కుపాదం..

- మొదటి పేజి తరువాయి

అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి" అని సీఎం ఆదేశించారు.

ఐటీఐల ఆధునికీకరణపై ఆరా..

రాష్ట్రంలోని ఐటీఐలను 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు'(ఏటీసీ)గా ఆధునికీకరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ పురోగతిపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధుల మంజూరుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యాక్ట్‌పై పూర్తిస్థాయి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

## హైకోర్టు, అసెంబ్లీ భవనాల

# నిర్మాణానికి టెండర్లు

- మొదటి పేజి తరువాయి

103 ఎకరాల్లో విభిన్న నమూనాతో అసెంబ్లీ భవనం అసెంబ్లీ భవనాన్ని అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో నిర్మించనున్నారు. 103.76 ఎకరాల్లో.. 11.21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు మూడు అంతస్తులతో అసెంబ్లీ భవనాన్ని విభిన్నంగా రూపుదిద్దారు. లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ డిజైన్ చేసింది. పైన ఎత్తైన శిఖరం ఆకారంలో ఆకృతి ఉంటుంది. అందులో పైకి వెళ్లి అమరావతి నగరాన్ని చూసేలా ప్రణాళిక చేశారు. 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ భవనానికి అంచనాలు రూపొందించిన సమయంలో రూ.555 కోట్ల వ్యయమవుతుందని తేల్చారు. వైకాపా ప్రభుత్వం రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో అంచనా వ్యయం పెరిగి.. రూ.768 కోట్లకు చేరింది. మొదటి అంతస్తులో మంత్రుల ఛాంబర్లు, అసెంబ్లీ హాల్, కౌన్సిల్ హాలు, క్యాంటీన్లు, సెంట్రల్ హాలు, లైబ్రరీ ఉంటాయి. రెండో అంతస్తులో కమిటీల ఛాంబర్లు, సభ్యుల లాంజ్, అసెంబ్లీ, కౌన్సిళ్ల హాళ్లు, శిక్షణ కేంద్రం వంటివి రానున్నాయి. మూడో అంతస్తును నగరాన్ని చూసేందుకు ఉద్దేశించారు.

### శాశ్వత హైకోర్టు డిజైన్

### 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హైకోర్టు

శాశ్వత హైకోర్టు భవనాన్ని అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో నిర్మించనున్నారు. మొత్తం 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు 7 అంతస్తులతో భవనాన్ని డిజైన్ చేశారు. ఏడో అంతస్తులో పూర్తిస్థాయి కోర్టు సమావేశ మందిరం, డైనింగ్ హాల్, సువిశాల గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నారు. గతంలో అంచనా వ్యయం రూ.860 కోట్లు కాగా, 2019 ఫిబ్రవరి 3న అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి. తాజా అంచనా ప్రకారం.. ఈ భవన నిర్మాణ వ్యయం రూ.1,048 కోట్లకు చేరింది.

# యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉంది

పిఠాపురం వేదికగా ఈ నెల 14న జరగ నున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క జనసేన నాయకుడు, జన సైనికుడు, వీరమహిళ తీసుకోవాలని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో దిగ్విజయం సాధించిన అనంతరం జరుగుతున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో యావత్ దేశం చూపు పిఠాపురం సభపై ఉందని, సభను

జయప్రదం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హోలీ పండగ నాడు నిర్వహిస్తోన్న ఈ సభను పండగ వాతావరణంలో జరుపుకొందామని చెప్పారు. సభ జరిగిన తీరు చూసిన ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు జనసేనే అనుకునేట్టుగా మనందరం కలిసి పని చేద్దామని అన్నారు. సభ నిర్వహణ కోసం వేసిన 14 కమిటీలు... సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి కమిటీ మరో కమిటీతో సమన్వయం చేసుకుంటూ సభను జయప్రదం చేయాలని సూచించారు. ఈ నెల 8వ తేదీన కాకినాడలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఆవిర్భావ సభ నిర్వహణ కోసం నియమించిన కమిటీలతో నాదెండ్ల మనోహర్ నేడు కాకినాడలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 2014లో జనసేన పార్టీని స్థాపించారు. పార్టీ స్థాపించినప్పుడు నుంచి ఎన్నో కష్టనష్టాలు, అటుపోటులను తట్టుకొని పార్టీని తన సొంత రెక్కల కష్టంతో ముందుకు నడిపారు. ఇన్నేళ్ల పార్టీ ప్రస్థానంలో ఎనాడూ కూడా రాజకీయ లబ్ధి కోసం ఆయన పని చేయలేదు. మానవత్వం, నిజాయతీతో కూడిన విలువైన ప్రయాణం మాత్రమే చేశారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని విధంగా వంద శాతం స్ట్రైక్ రేట్ తో ఈ రోజు మనం విజయం సాధించాం. పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్నాం" అని వివరించారు.

### రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్

పొత్తు నిలబెట్టడానికి ఆయన ఎన్నో త్యాగాలు చేశారు. బీజేపీ కోసం తన సీట్లను త్యాగం చేశారు. చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ ను నిరసిస్తూ పరామర్శించడానికి వస్తుంటే ఆయన విమానం టేకాఫ్ కాకుండా చేశారు. రోడ్డు మార్గంలో వస్తే బోర్డర్ లో పోలీసులు అడ్డుకున్నారు. జోరు వానలో జన సైనికులు, వీర మహిళలు ఆయనకు ఎంత అండగా నిలబడ్డారో ఆనాడు మనం చూశాం. రాష్ట్ర రాజకీయాల్లో అదే టర్నింగ్ పాయింట్. అది ఎవరూ మరిచిపోకూడదు. చంద్రబాబు గారిని పరామర్శించిన అనంతరం పొత్తుపై ప్రకటన చేశారు. బీజేపీని ఒప్పించి కూటమి కట్టడానికి కారకుడయ్యారు. ఆయన ఎటువంటి నిర్ణయం తీసుకున్నా మనందరం ఆయన వెనుక నడవాలి.

### ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు తెలుసు

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇగోలు పక్కన పెట్టి మనందరం కలిసి పనిచేయాలి. చిన్న చిన్న అభిప్రాయభేదాలు ఉంటే మనం మాట్లాడుకుంటే సమసిపోతాయి. కూటమిలో ఉన్న మూడు పార్టీలు సమానమే. ఒకరు ఎక్కువ... ఇంకొకరు తక్కువ కాదు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇంతటి ఘన విజయం సాధ్యమైంది.

మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని అసెంబ్లీ సాక్షిగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఆయన తన భవిష్యత్తు గురించి ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా మనందరికీ ఆకాంక్షలు ఉంటాయి. చిన్న చిన్న పదవులు ఆశిస్తాం. అధ్యక్షులు దృష్టిలో అన్ని ఉన్నాయి. ఎవరికి ఎప్పుడు ఏం చేయాలో ఆయనకు బాగా తెలుసు.

# గుండె నొప్పి అంటూ పోసాని డ్రామా..

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి అన్ని వైద్య పరీక్షలు చేయించామని, ఆయనకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోసాని ఆరోగ్యంపై సీఐ వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ, కడుపు నొప్పి అని పోసాని కృష్ణమురళి డ్రామా ఆడారని తెలిపారు. పోసానికి అన్ని పరీక్షలు చేయిస్తే ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి, కడప రిమ్స్ వైద్యులు ధృవీకరించారని తెలిపారు.

పోసాని కృష్ణమురళిని మొన్న రాత్రి అరెస్ట్ చేసి, రాజంపేట సబ్ జైలుకు తరలించామని వెల్లడించారు. ఈరోజు ఉదయం తనకు అస్వస్థతగా ఉందని, కడుపులో నొప్పిగా ఉందని పోసాని చెప్పాడని తెలిపారు. దీంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చేర్చామని వెల్లడించారు. ఆ తర్వాత అక్కడి నుండి కడప రిమ్స్‌కు తరలించామన్నారు.పోసానికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారని, ఈసీజీ సహా ఛాతీకి సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించారని ఈ వైద్య పరీక్షల్లో ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వెల్లడైందని తెలిపారు. అతను నాటకమాడాడని తమకు అర్థమైందని తెలిపారు. పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని వెల్లడించారు.

# ఆశా వర్కర్లపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు

:ఏపీలోని కూట మి ప్రభుత్వం ఆశా వర్కర్లపై వరాల జల్లు కురిపించింది. ఆశా వర్కర్ల గరిష్ఠ వయోపరి మితిని 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అలాగే ఆశా వర్కర్లందరికీ ప్రయోజనం చేకూరేలా గ్రాట్యుటీ చెల్లించాలని

సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.

అంతేగాక మొదటి 2 ప్రసవాలకు ఇకపై 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే వెలువడనున్నాయి.

కాగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు 42,752 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారు. వీరిలో గ్రామాల్లో 37,017 మంది ఉంటే... పట్టణాల్లో 5,735 మంది ఉన్నారు. ప్రస్తుతం వారికి నెల జీతం కింద రూ. 10 వేలు అందుతోంది. ఇక సర్వీసు ముగింపులో గ్రాట్యుటీ కింద రూ. 1.5 లక్షలు అందే అవకాశం ఉంది.

# 125 ఏళ్లలో ఈ ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం

1901 నుండి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉంటుందని, వడగాలులు కూడా తీవ్రంగా ఉంటాయని తెలిపింది.ఏప్రిల్, మే నెల వచ్చేసరికి 44 నుండి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. 1901 నుండి సరాసరి సగటు తీసుకుంటే ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశముందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది.దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. 125 సంవత్సరాల సరాసరి తీసుకుంటే గాలిలో తేమ తీవ్రత తగ్గినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# యాదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నిన్న ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతాయి. ఆలయ గోపురానికి బంగారు తాపడం అనంతరం వచ్చిన బ్రహ్మోత్సవాలు ఇవి. ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.మొదటిరోజు శ్రీ విష్వక్సేనారాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం పూజలు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదట గర్భాలయంలోని స్వయంభు నారసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

## పిల్లలను అన్ని షోలకు

# అనుమతించాలి

- మొదటి పేజి తరువాయి

విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం గత ఉత్తర్వులను సవరించి, 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది.

## రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల

# ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో రా హుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగా లు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయాని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మాట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెంచడం ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్** :ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం షాకిచ్చింది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడించింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆయనకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## రెచ్చిపోతున్న రష్యా

# ఉక్రెయిన్ పై మరోసారి దండయాత్ర : 2 గ్రామాలు స్వాధీనం

ఖార్కివ్ ఏరియాను టార్గెట్ చేస్తున్న దాడుల్లో.. ఇళ్లు, దుకాణాలు చాలా వరకు నేల మట్టం అయ్యాయి. 154 డ్రోన్లు రష్యా నుంచి వచ్చాయని ఉక్రెయిన్ ప్రకటించగా.. చాలా మంది గాయపడ్డారని స్పష్టం చేసింది. అమెరికా, ఉక్రెయిన్ చర్చల విఫలం తర్వాత.. మూడో ప్రపంచ యుద్ధం అంటూ అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యల తర్వాత రష్యా మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డ్రోనర్

మిస్సైల్స్ తోపాటు గ్రౌండ్ ఆపరేషన్ సైతం వేగవంతం చేసింది రష్యా. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలోని డొనెట్స్ ఏరియాలోని బుర్లాట్స్కీ, స్కుడ్నే అనే రెండు గ్రామాలను స్వాధీనం చేసుకుంది. రష్యా దళాలు ఆయా గ్రామాల్లో ప్రవేశించి జెండాలు ఎగరవేసినట్లు రష్యా న్యూస్ ఏజెన్సీ %టాటా% ప్రకటించింది. రష్యా సైన్యం తూర్పు ప్రాంతంలో చాలా రోజులుగా కాల్పుల విరమణ అమలు చేస్తోంది. అమెరికాలో జరిగిన పరిణామాల తర్వాత ఒక్కసారిగా దూకుడుగా వ్యవహరిస్తుందని రష్యా మీడియా వెల్లడించింది. ఇప్పటికే రెండు గ్రామాలను స్వాధీనం చేసుకున్న రష్యా.. ఉక్రెయిన్ లోని తూర్పు డొనెట్స్ ఏరియా మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకొనే విధంగా సైన్యం ముందుకు కదులుతున్నట్లు వెల్లడించింది ఆ న్యూస్ ఏజెన్సీ. ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో కొన్నాళ్లుగా సైలెంట్ గా ఉన్న రష్యా దళాలు.. ఇప్పుడు ఒక్కసారిగా దాడులు చేస్తూ ముందుకు రావటంపై ఉక్రెయిన్ ఆందో ళనగా ఉంది. ఇప్పటికే రెండు గ్రామాలను స్వాధీనం చేసుకున్న రష్యా.. ఇదే ఊపులో పట్టు సాధించే దిశగా అడుగులు వేయొచ్చని ఉక్రెయిన్ ఆందోళనగా ఉంది.

# తునికి ఆకు సేకరణకు ప్రభుత్వం వెంటనే టెండర్లను నిర్వహించాలి.

- 50 తునికి ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలి.
- ప్రభుత్వమే తునికాకు సేకరణ చేపట్టాలి.
- ఆకు సేకరణ ప్రజలకు నేరుగా చేతికే డబ్బులు ఇవ్వాలి:న్యూడెమోక్రసీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 01,**తునికి ఆకు సేకరణ కొరకు ప్రభుత్వం వెంటనే టెండర్ల ను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ఒకవేళ టెండర్లు కాంట్రాక్టర్లు వేయకపోతే ప్రభుత్వం తునికాకు సేకరణ చేపట్టాలని సిపిఐ(ఎమ్ -ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్యుల సమావేశం కామ్రేడ్ ముసలి సతీష్ అధ్యక్షతనలి పాల్వంచ పట్టణంలోని గాంధీనగర్ లో వై ఎఫ్ టి యు కార్యలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వర్ రావు, మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వేసవికాలం లో గిరిజన ప్రజలకు జీవనాధారమైన తునికాకు సేకరణకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి తునికాకు మోడెం కొట్టించాలని(ప్రూనింగ్ పనులు) వారు డిమాండ్ చేశారు.
50 తునికి ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాల ని, పెండింగ్లో ఉన్న బోనస్ ను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్ కె ఉమర్, జిల్లా,డివిజన్ నాయకులు వెంకటేశ్వర్లు,రాంబాబు, రెడ్డి, రాఘవులు,నాగరాజు,సోమ వినోద, సమ్మక్క, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ లో టి యు డబ్ల్యు జే (ఐ జె యు ) సభ్యత్వం నమోదు.

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో.



**సి.కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 1.**వలిగొండ మండల కేంద్రంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక యూనియన్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు దూలం శ్రీనివాస్, మండల అధ్యక్షులు పడమటి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విజయవంతంగా పూర్తి అయింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని ముమ్మందు కూడా జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బొడిగె మధుబాబు,
పల్సం మైసయ్య, పి రాజయ్య,జి బాలరాజు, వై సత్యనారాయణ రెడ్డి
పల్సం బాలరాజు, జి అచ్చయ్య, ఆర్ మల్లేశం, కె శ్రీశైలం, యం వెంకటేశం, ఎన్ వలి, బి సంతోష్, బి మధు, డి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేత



**మార్చి 02 ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ జైత్ర తండ గ్రామం, రెడ్యతండ వాసులు మార్చి 7 నుండి 11 తేదీ వరకు జరగనున్న జగదంబ మరియమ్మ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నూతన దేవాలయం ప్రారంభోత్సవ వేడుకలోలి పాల్గొనాల్సిందిగా దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన తండ వాసులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఏఎస్టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాబ్య నాయక్ రతన్ నాయక్ తండ నాయకులు పాల్గొన్నారు

# పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 01,**జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటి నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమ బద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 54,000 మన్యం లక్ష్మమ్మకు అందజేత..

- గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి ఒకటి.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54 వేల రూపాయలు మన్యం లక్ష్మమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జక్క రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి,జిల్లా నాయకులు దేగల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ఎడమ నరసింహారెడ్డి,మాజీ వాడు మెంబర్ ఎడమ రాఘవేందర్ రెడ్డి, వడ్లకొండ సునీత,కొలిచెలిమీ అండాలు, పెద్ద నరసింహారెడ్డి, చిట్యాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



**ఫిబ్రవరి 02 ( సీ కే న్యూస్) చేగుంట:**విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ
నార్సింగి, 01-03-2025,శనివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నార్సింగిలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని వివిధ సబ్జెక్టులు బోధించి విద్యార్థులను అలరించారు. ప్రధానోపాధ్యాయులు గా భరత్, హారిక, డీఈవో గా అరవింద్, ఎంఈవో గా కావ్య, ఉపాధ్యాయులు గా నిఖిత, శ్వేత, అర్పియా, శ్రీశాంత్, ఉదయ్, సాయిచరణ్, అమన్ పాషా, నవీన్ మరియు పీడీ గా నవీన్ తదితరులు వివిధ సబ్జెక్టు బాధ్యతలు నిర్ణయం
నిర్వర్తించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయులు పూర్ణచ్చందర్ రామకృష్ణ స్వామి, దీప, పల్లవి, స్వప్న, పుష్పలత, కిషన్, భాస్కర్, వెంకటేశం, రమేష్, సంతోష్ తదితరులు పర్యవేక్షించారు.

# సింగరేణి నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు ఎండి బలరాం ఆదేశాలు అమలు చేయాలి.

ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతిపత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 01,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా నర్సరీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సెంట్రల్ జీవో ప్రకారం వేతనాలు ప్రావిడెంట్ ఫండ్ సింగరేణిలో ఉచిత వైద్య సౌకర్యం బ్యాంకుల ద్వారా వేతనాలు తదితర సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఆదేశాలు మణుగూరు లో కూడా సత్వరమే అమలు చేయాలని కోరుతూ శనివారం నాడు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు ఏరియా అధ్యక్షులు మంగీలాల్ విలేకరులకు తెలిపారు. ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో చేసిన పలు ఆందోళనలు అభ్యర్థుల ఫలితంగా నర్సరీ కాంటాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుతో పాటు సంక్షేమం కూడా అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎండి బలరాం కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా నర్సరీ కాంటాక్ట్ కార్మికులు
ఆర్ లక్ష్మీ రేణుక, ఏ ఇందిరా, బి లక్ష్మి, ఎం సాయి దుర్గ దేవి ఎం, ఈ రాజేశ్వరి, ఎస్.కె షాహిన్, బి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఎస్ ఆర్ డీజీ స్కూల్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 01,**కొత్తగూడెం మార్చ్ స్థానిక రామ్ నగర్ లోని ఎస్ ఆర్ డీజీ పాఠశాలలో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన వివిధ రకాల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులచే తయారు చేయబడిన ప్రదర్శనలో భూకంపాలను కొలిచే రిక్టర్ స్కేల్, చంద్రయాన్, వివిధ రకాలైన వైజ్ఞానిక ప్రదర్శన చూడముచ్చటగా ఉన్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ వై.సతీష్ మాట్లాడుతూ కొత్త కొత్త ఆలోచనలకు కొత్త కొత్త ఆవిష్కరణలకు మన ఎస్ ఆర్ నాంది భూతం కావాలని, విద్యార్థుల లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని అభివృద్ధి పరచడంలో ఎస్ ఆర్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నారులచే పూలు,పండ్లు జంతువులు, కూరగాయలుగా వివిధ వేషధారణలతో అందరిని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులచే సమకూర్చబడిన పండ్లు కూరగాయలను సత్యసాయి సంఘ సేవ ట్రస్ట్ లో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరులకు మరణం లేదు,

- విశ్వం ఉన్నంతకాలం సజీవంగా ఉంటారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం.




**సి.కె న్యూస్ మార్చి1 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో
మాదిగ అమరవీరులకు నివాళులర్పించడమైనది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా
ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు పాల్గొని , అమరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి తదనంతరం వారు మాట్లాడుతూ,మాదిగ అమర వీరులారా,
జాతి త్యాగ ధనులారా
మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు
మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు.
మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం.
తెలబండ్ల రవి మాదిగ,
సిర్రా నాగేశ్వరరావు మాదిగ,
మీరా సాహెబ్ మాదిగ,
గింజారపు ప్రభాకర్ మాదిగ,
పొన్నాల సురేందర్ మాదిగ,
నడిమిండ్ల దామోదర్ మాదిగ,
ములుగు మహేష్ మాదిగ,
దర్శనాల భారతి మాదిగ,
పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ,
నకిరేకంటి యాకయ్య మాదిగ ,
పాముల సుబ్బయ్య మాదిగ ,
వేల్పుల సూరయ్య మాదిగ ,
యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళు లు అర్పిస్తున్నాం. 30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకృష్ణన్న పిలుపు మేరకు శ్రమించారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నాం.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
ఎం డి శంషుద్దీన్ ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు ,
మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ,
చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి ,
కొట్ట కళ్యాణ్ మాదిగ మండల నాయకులు , గొల్లపెల్లి అనిల్ మాదిగా, నక్క రమేష్ మాదిగ, కొట్టే శంకర్ మాదిగ, బొడ్డు ప్రణయ్ మాదిగ, బైరపాక అరవింద్ మాదిగ, బరిగల ప్రదీప్ మాదిగ, కన్నె పోగు నితిన్ మాదిగ, గంగారపు శ్రీధర్ మాదిగ, చిలుక అభిలాష్ మాదిగ, బట్టు పవన్ మాదిగ, చిలుక ఏలియా మాదిగ, గంగారపు ప్రభుదేవ్, దామెర సంజీవ మాదిగ
తదితరులు పాల్గొన్నారు.

# హలో ఏపీ కూటమి ప్రభుత్వం పెట్టింది టోపీ

## బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ప్రభుత్వం వంచన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఫైర్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 01 :** విశాఖపట్నంలోని వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అది బడ్జెట్ ప్రసంగం కాదు లోకేష్‌ను పొగిడే కార్యక్రమం ప్రజలను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం చెప్పుకోవడానికి చేసిందేమీ లేదు. అందుకే నిందల పర్వం జగన్ ని విమర్శించడం లోకేష్‌ను మరీమరీ పొగడడం బడ్జెట్ ప్రసంగంపై గుడివాడ అమర్‌నాథ్ ధ్వజం చంద్రబాబు వంచన మోసాలకు ప్రతిరూపంగా బడ్జెట్ అప్పుల గురించి బడ్జెట్‌లో చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం పాలన చేతకాక ఏడాదిలోపే చంద్రబాబు చేతులెత్తేశారు పేరుకే చంద్రబాబు అనుభవం ప్రచారంలోనే విజనరీ కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకోలేని అసమర్థుడు చంద్రబాబు పాలనపై ప్రజల్లో ఇప్పటికే అసహనం మొదలైంది అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు ప్రెస్ మీట్‌లో గుడివాడ అమర్‌నాథ్ స్పష్టీకరణ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ చంద్రబాబు మార్క్ వంచన, మోసానికి ప్రతిబింబంగా ఉందని, ప్రభుత్వంపై ఆధారపడిన పేద బలహీనవర్గాల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ఈ బడ్జెట్ కనిపించడం లేదని విశాఖ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆక్షేపించారు. ఏపీ అంటే అమరావతే అన్నట్టు అమరావతి అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించి, రాష్ట్రంలో వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీల్లోని ఫ్రీబస్, ఆడ బిడ్డ నిధి, నిరుద్యోగ భృతి వంటి పథకాలను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు అరకొర నిధులు కేటాయించడం ద్వారా, వాటి అమలుపైనా అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు 9 నెలల పాలనపై ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మొదలైందని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని విశాఖలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు ప్రెస్‌మీట్‌లో గుడివాడ అమర్‌నాథ్ ఇంకా ఏం మాట్లా డారంటే. మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నమ్మి కూటమికి ఓటేసిన ప్రజలను చంద్రబాబు మరోసారి వంచించారు. సంక్షేమ పథకాలకు అరకొర కేటాయింపులతో పాటు కొన్ని పథకాలను పూర్తిగా విస్మరించడంతో ద్వారా వంచనకు, మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని నిరూపించుకున్నారు. ప్రభుత్వంపై ఆధారపడిన పేదలను ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. వెనకబడిన వర్గాలను ఆదుకుని, వారి జీవన ప్రమాణాలు పెంచేలా ఈ బడ్జెట్ కనిపించడం లేదు. అధికారంలోకి రావడం కోసం సూపర్ సిక్స్ వాడుకున్నారే కానీ, అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనిపించడం లేదు. ఈ ప్రభుత్వం మీద ప్రజలకు కూడా నమ్మకం పోయింది. పథకాలపై చిత్తశుద్ధి లేదు మహిళలకు ఇస్తామన్న ఆడబిడ్డ నిధి, ఫ్రీ బస్, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ పథకాలను పూర్తిగా ఎత్తేశారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. తల్లికి వందనం పథకానికి అరకొర నిధులు కేటాయించారు. 80 లక్షల మంది పిల్లలకు రూ.15 వేలు చొప్పున ఇవ్వడానికి రూ.12,450 కోట్లు కావాల్సి ఉంటే, బడ్జెట్‌లో చూపించింది రూ.9,400 కోట్లు మాత్రమే. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చేది కాకుండా, రూ.20 వేల చొప్పున ఇస్తామని చెప్పి, ఇప్పుడు మాట మార్చారు. పీఎం కిసాన్ పథకానికి ముడి పెట్టి ఇస్తామని చెప్పి మళ్లీ మోసగించారు. రూ.10 వేలకూ పైగా కోట్లు అవసరమైతే కేవలం రూ. 6300 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా పథకం అమలుపై రైతుల్లో సందేహాలు కలుగుతున్నాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగ యువతను, ఎన్నికల హామీలు నెరవేర్చకుండా ఉద్యోగులను.. ఇలా అన్ని వర్గాలను చంద్రబాబు ప్రభుత్వం దారుణంగా వంచించింది. వాస్తవాలు చెప్పేందుకు భయం వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అప్పులపై అసత్యాలు ప్రచారం చేశారు. రూ. 14 లక్షల కోట్ల అప్పులంటూ ఆధారాలు లేకుండా విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. అలాంటి నాయకులు ఈనాడు బడ్జెట్‌లో అప్పుల గురించి వాస్తవాలు చెప్పడానికే భయపడిపోతున్నారు విజనరీని, అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబు ఏడాది కూడా కాకుండానే పాలన చేతకాక చేతులెత్తేశారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మూలధన వ్యయం రూ.24 వేల కోట్లు చెప్పి, కేవలం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశారు. కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన నిధులను కూడా సాధించుకోలేని చేతకాని స్థితిలో చంద్రబాబు ఉన్నాడు. రూ.23 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.12 వేల కోట్లే తెచ్చారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ఊసేది మేనిఫెస్టోని వైయస్ జగన్ భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి అమలు చేశారు. 90 శాతం హామీలను అమలు చేసి మేనిఫెస్టో పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు మాత్రం ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసగించారు. కూటమి ఏడాది పాలనతోనే చంద్రబాబు, జగన్ పాలనల మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారు ఏపీ అంటే అమరావతే అన్నట్టు చంద్రబాబు ప్రవర్తిస్తున్నారు. అమరావతి అభివృద్ధికి రూ.6 వేల కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం, వెనుబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలను పూర్తిగా విస్మరించారు. విశాఖకు మెట్రో రైలు తీసుకొస్తామని ఎన్నికల్లో గొప్పలు చెప్పి బడ్జెట్‌లో దాని ఊసే మరిచారు. హలో ఏపీ కూటమి పెట్టింది టోపీ గ్రూప్%-%2 నిర్వణలో ప్రభుత్వం ఘోరంగా ఫెయిలైంది. నిరుద్యోగ యువత రోడ్డెక్కారు. వలంటీర్లను, బేవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించారు. వారంతా నిరసన తెలుపుతున్నారు. మద్దతు ధర కోసం మిర్చి రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాన్ని దించడానకి మహిళలు కూడా రోడ్డెక్కే రోజులు త్వరలోనే రాబోతున్నాయి ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపుతూ, ప్రశ్నించిన వారిని (అరెస్ట్ చేయడం, ఇంకా తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి వైయస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం తప్ప అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు శూన్యం. ఈ 9 నెలల చంద్రబాబు పాలనపై ప్రజల్లో ఇప్పటికే విరక్తి మొదలైంది. అందుకే హలో ఏపీ కూటమి పెట్టింది టోపీ.. అని ప్రజలు అంటున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గుర్తు చేశారు.

# మా ప్రాణాల కంటే ప్రయాణికుల శ్రేయస్సే మాకు ముఖ్యం.

- "ములుగు జిల్లా పోలీస్ శాఖ కీలక నిర్ణయంతో ప్రయాణికులకు ఊరట."
- "25 సంవత్సరాల తర్వాత ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు గల ఎన్-హెచ్ 163 జాతీయ రహదారికి విముక్తి."
- "ఏటూరునాగారం పోలీస్ బృందానికి మండల ప్రజల అభినందన జల్లులు."
- "ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి న్యాయం చేస్తున్నా ఏటూరునాగారం ఏఎస్పి - సిఐ-ఎస్సై విది నిర్వహణలు."
- "రహదారి విడుదలపై ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశాలు జారి "





**"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"**ములుగు జిల్లా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ముందు నుంచి గత 25 ఏళ్ల క్రితం ప్రజలు వారి ప్రయాణాన్ని సంతోషంగా సరళంగా కొనసాగించే రహదారినీ ఒక దుర్ఘటన వలన అప్పటి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిలిపివేయడం జరిగింది. సరిగ్గా 25 సంవత్సరాల క్రితం పోలీస్ స్టేషన్ పై జరిగినటువంటి పార్కింగ్ టాక్టర్ బాంబు దాడిలో ప్రభుత్వ ఆస్తి నష్టంతో పాటు ఆ దాడిలో ప్రాణనష్టం కూడా జరగడంతో అప్పటి ప్రభుత్వం ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి ఎన్-హెచ్ 163 జాతీయ రహదారిలో రాకపోకలు నిషేధించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు సకాలంలో చెరువలో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రత్యేక పథకాలతో నిర్మూలం చేయడంతో పాటు, రాష్ట్ర హెూం శాఖ పలు రకాల అండర్ ఆపరేషన్ ప్రోగ్రామ్స్ తో మావోయిస్టుల వేరివేత విషయంలో రాష్ట్ర పోలీస్ శాఖ కేంద్ర బలగాలతో మమేకమై ఎక్కడికక్కడ ప్రత్యేక నిఘ క్యాంపులు నిర్వహించడంతోపాటు ప్రజల్లో ఫ్రెండ్లీ పోలీస్ గా పలు రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతూ అనగా ఆయుధంతో కాదు ఆయుధం లాంటి రాజ్యాంగ బద్ధమైన అంశాల గూర్చి ప్రజాస్వామ్యంలో ప్రజలతో కలిసి ప్రభుత్వంతో పోరాడి సాధించాలి అని మారుమూల గ్రామాల్లో యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వలనే తెలంగాణ రాష్ట్రంతో పాటు రాష్ట్ర సరిహద్దుల్లో గల రాష్ట్రాలు కూడా మారాయి.. ప్రభుత్వం నిషేధించిన పలు రకాల సంఘాలకు నేరుగా ప్రభుత్వమే పలు రకాల అవకాశాలు కలిగించడంతో.. పదుల సంఖ్యలో అరణ్య మారణ హెూమాన్ని వదిలి జన జీవన స్రవంతిలో పదుల సంఖ్యలో మావోయిస్టులు అప్రూవల్ గా మారి లొంగిపోతున్నందున రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి... అప్పటి అవగాహన లేని సిద్ధాంతాలను నమ్మి ఆయుధం పట్టిన వీరులంతా రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ శాఖ తీసుకొచ్చిన ప్రత్యేక స్పష్టబద్ధమైన నిబంధనలకు లొంగి జనజీవన స్రవంతిలో కలిసేందుకు అధిక సంఖ్యలో సిద్ధమవుతున్నారు..

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ . పి.ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఐపీఎస్, సూచనల మేరకు

అన్ని విధాలుగా పటిష్ట భద్రత చర్యలు తీసుకోనీ %చీఎ% 163 జాతియ రహదారినీ శనివారం ఉదయం ఏటూరునాగారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, రోడ్డు మార్గం గేట్లు ఎత్తివేసి తెరవడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ గత

2001లో నక్సల్స్ పోలీస్ స్టేషన్ పై దాడి చేసి ఐదుగురిని హతమార్చారు. అప్పుడు ప్రధాన రోడ్డు పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఉండటంతో మందుపాతర్లను ట్రాక్టర్లలో అమర్చి పేల్చివేశారు. అప్పటి ఎస్సై, ప్రస్తుత ఏసీపీ కిరణ్ కుమార్ ఎదురుదాడి చేసి వీరోచితంగా పోరాడారు.

నాటి నుండి నేటి వరకు భద్రత చర్యలలో భాగంగా రోడ్డు మార్గం గేట్లు మూసివేసి దారి మరలించడం . జరిగింది.

కాగా, ప్రస్తుతం ఈ రోడ్డు మార్గం 25 ఏండ్ల తరువాత తిరిగి ప్రజలు వాహనదారుల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందీ లేకుండా అభివృద్ధి లో భాగంగా తిరిగి నేడు ఇట్టి %చీఎ% 163 జాతీయ రహదారిపై గేట్లుఎత్తివేసి

ప్రారంభం చేయడం జరిగింది. జాతీయ రహదారిపై మూసివేసిన గేట్లు ఎత్తివేయడం తొ ప్రజలు వాహనదారులు. పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# అనుమతులు లేని ఫ్లెక్సీలను తొలగించిన పంచాయతీ సెక్రటరీ నరేందర్ సిబ్బంది.

**అనుమతులు లేని హెూర్డింగ్స్ రెప్పపాటు లోనే ప్రమాదాలు కథనానికి స్పందించిన చుంచుపల్లి అధికారులు.**

**సెక్రటరీ కి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 01,**చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ పరిధి మొదలుకొని కొత్తగూడెం వరకు రోడ్డు ఇరువైపులా అనుమతులు లేని హెూర్డింగ్స్ ఫ్లెక్సీలతో ప్రమాదాలు నిత్యము జరుగుతూనే ఉన్నారు .. అనుమతులు లేని హెూర్డింగ్స్ రెప్పపాటు లోనే ప్రమాదాలు టైటిల్ తో%ూా% నేడు ప్రచురించడం జరిగింది.. స్పందించిన అధికారులు.. ఫ్లెక్సీలను తీసివేయడం జరిగింది.. హెూర్డింగ్స్ లో ఫ్లెక్సీలు పెట్టుకోవాలి అని అనుకుంటే పంచాయతీ కార్యదర్శి నీ సంప్రదించలని ఫ్లెక్సీలు పెట్టుకోవాలనుకుంటే రుసుము పంచాయతీకి చెల్లించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ సెక్రటరీ నరేందర్ తెలియజేసినారు.. వెంటనే స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు..



## ఫ్లెక్సీలు తొలగిస్తూ విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి

**ఒంగోలు మార్చి 1 సి కే న్యూస్** కనిగిరి మండలంలోని పునుగోడులో శనివారం విషాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను తొలగిస్తున్న క్రమంలో విద్యుత్ షాక్కు గురై ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నాయిబ్రాహ్మణ నందయువసేన రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక.

- చట్టసభల్లో పోటీ చేయాలి.
- రాష్ట్ర అధ్యక్షులు ఇంటూరి బాబ్జినంద





**చిలకలూరిపేట: సి కే న్యూస్** పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ లో గల మెడికల్ హాల్ నందు శనివారం ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ నందయువసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పలు తీర్మానాలను చర్చించుకొని ఆమోదింప చేసుకున్నారు. మే నెల మొదటి వారంలో శ్రీకాకుళం పర్యటనతో రాష్ట్ర పర్యటనకు శ్రీకారం చుట్టి అన్ని జిల్లాలు పర్యటిస్తూ జిల్లా అధ్యక్షులను, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ సంవత్సరం చివరికి నాయిబ్రాహ్మణ రాష్ట్ర మహాగర్జనసభ జరపాలని నిర్ణయించారు.నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు ఇంటూరి బాబ్జినంద ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూల నుంచి అనేకమంది నాయకులు హాజరయ్యారు. చిలకలూరిపేటకు చెందిన కొంద్రముట్ల నాగేశ్వరరావునీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.రాజకీయ పార్టీలకు అతీతంగా నాయి బ్రాహ్మణులను ఏకం చేస్తూ ఎక్కడ ఏ అన్యాయం జరిగినా కులంతరపున నిలబడి పోరాడాలని నందయువసేన ప్రధాన లక్ష్యం రాజకీయాలలో క్రియాశీలకంగా నాయిబ్రాహ్మణులను చేస్తూ ప్రాతినిధ్యం సాధిస్తూ మన చిరకాల వాంఛ చట్ట సభల్లో నాయిబ్రాహ్మణులకు స్థానం సంపాదించడమే లక్ష్యంగా రాజకీయపార్టీల దృష్టికి తీసుకెళ్ళి సాధించే దిశగా కృషి చేయాలని నిర్ణయించటం జరిగింది. నాయిబ్రాహ్మణ కుల దైవం భగవాన్ ధన్వంతరి జయంతి,భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతిని యువసేన ఆవిర్భావ దినోత్సవం తో పాటు కలిపి ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో పెద్దల సహాయ సహకారాలతో సూచనలతో తప్పనిసరిగా జరపుకోవలనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయి బ్రాహ్మణ సాంఘియులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో పేదలకు భారీ కేటాయింపులు...



**శ్రీకాళహస్తి, సి కే న్యూస్** కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రంలోని పేద వర్గాలకు మేలు చేస్తుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవా రెడ్డి కొనియాడారు. శనివారం.ఆయన శ్రీకాళహస్తి టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు బడ్జెట్లో సముచిత స్థానం కలిగిందన్నారు అదేవిధంగా కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం రైతులకు పెట్టుబడి సాయం కూడా త్వరలో అదుతుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లాగా కాకుండా పేద వర్గాల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..

## అభివృద్ధి పనులను త్వరితగతిని పూర్తి చేయాలి - అధికారులకు మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశం



**నంద్యాల, మార్చి 1 సి కే న్యూస్** బనగానపల్లె పట్టణంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లె పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం మంత్రి స్వయంగా పరిశీలించారు. జుర్రేరు వాగులోకి మురికి నీరు కలవకుండా, ప్రత్యామ్నాయంగా కొత్తగా పట్టణంలో నిర్మిస్తున్న ఈ డ్రైనేజీ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బనగానపల్లెలోని ఆస్థానం వద్ద సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. సీసీ రోడ్ల పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని, అదే సమయంలో పనుల నాణ్యతా విషయంలో రాజీపడకుండా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

## గుంటూరు, కృష్ణా... ఇప్పుడు చిత్తూరు

ఆంధ్రప్రదేశ్ లో వరస అరెస్ట్ లు వైసీపీ నేతలను భయపెడు తున్నాయి. ఇప్పటికే అనేక మంది అరెస్టయ్యారు. కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. మరికొందరు ఇంకా జైలులోనే రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ఇప్పటికే మాచర్లమాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ లు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చారు. తర్వాత కొన్ని రోజుల క్రితం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. తాజాగా సినీ నటుడు పోసాని కృష్ణమురళికి రైల్వే కోడూరు కోర్టు పథ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. దీంతో పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై వైసీపీలో జోరుగా చర్చ జరుగుతుంది.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన నాటి నుంచి టీడీపీ, జనసేన క్యాడర్ నుంచి ఒకటే డిమాండ్ వినపడుతుంది. తమ అధినేతలను,వారి కుటుంబాలను కించపర్చే విధంగా మాట్లాడిన వారిని ఇంకా ఎందుకు లోపలెయ్యలేదంటూ తెలుగు తమ్ముళ్లు ఆవేశంగా ప్రశ్నిస్తున్నారు. అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. కానీ తొమ్మిది నెలలవుతున్నా తమ అధినేతలను, కుటుంబ సభ్యలను కించపర్చిన వారిని అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అరెస్ట్ చేయాలంటూ నిలదీస్తున్నారు. నిజంగా ఇది అధికారంలో ఉన్న నేతలపై కొంత ఒత్తిడి పెరిగిందనే చెప్పాలి. కానీ ఇప్పుడు పోసాని తర్వాత ఎవరు అరెస్ట్ అవుతారన్న దానిపై పెద్దయెత్తున ఊహాగానాలు చెలరేగుతున్నాయి. మాజీ మంత్రి కొడాలి నాని ఇందులో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారని చెబుతున్నప్పటికీ, ఈసారి మాత్రం చిత్తూరు జిల్లాకు చెందిన ఒక నేతను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అనంతపురం జిల్లాకు చెందిన హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 5వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే గోరంట్ల మాధవ్ కంటే ముందుగా రెడ్డి సామాజికవర్గం నేత ఒకరిని అరెస్ట్ చేసే అవకాశముందని టీడీపీ క్యాడర్ పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.ఇప్పటికే సదరు నేతపై అనేక కేసులు నమోదయి ఉండటంతో పాటు అనేక అక్రమాలు గత ప్రభుత్వ హయాంలో జరిగాయన్న నిర్ధారణకు రావడంతో త్వరలోనే అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. అదే జరిగితే వైసీపీలో ఒక కుదుపు కుదిపినట్లే అవుతుం ది. ఎందుకంటే బడా నేతను అరెస్ట్ చేయడంతో టీడీపీ నేతలతో సుదీర్ఘకాలం వైరం ఉన్న ఆ నేత పనిపట్టాలని చిత్తూరు జిల్లా టీడీపీ నేతలు కూడా పట్టుబడుతున్నారు. దీంతో త్వరలోనే ఆ నేతను అరెస్ట్ చేసే అవకాశముంది. ప్రస్తుతం కృష్ణా, గుంటూరు జిల్లాలకే పరిమితమయిన అరెస్ట్ ల పర్వం చిత్తూరు జిల్లాకు పాకే అవకాశముందని తేలడంతో ఫ్యాన్ పార్టీలో కొంత అలజడి రేగిందనే చెప్పాలి. మొత్తం మీద వరస అరెస్ట్ లతో వైసీపీ నేతలు భయపడిపోతున్నారు.

## నిధుల లేకుండానే నిర్మాణం

అసంబద్ధ రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఆంధ్రప్రదేశ్ తమకంటూ అమరావతిని ప్రజా రాజధానిగా ఏర్పాటు చేసుకుందన్నారు పయ్యావుల కేశవ్. దీనికి ఆనాడు ఆమోదం తెలిపి.. అధికారంలోకి రాగానే మాట మార్చారని వైసీపీపై విమర్శలు చేశారు. మాట మార్చడమే కాకుండా.. అమరావతి విధ్వంసానికి కూడా నడుం బిగించారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ అరాచక విధానాలపై అమరావతి రైతులు పోరుబాట పట్టి తమను తాము కాపాడుకుంటూ రాజధానిని కూడా కాపాడుకున్నారని కితాబు ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా. రాజధాని పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పయ్యావుల ప్రకటించారు. రాజధాని అనేది ఓ ప్రాంతం కోసం కాదు... రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే గ్రోత్ ఇంజిన్‌గా అమరావతిని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.మహారాష్ట్ర అభివృద్ధికి ముంబై ఎంత కీలకమో, తెలంగాణ వృద్ధికి హైదరాబాద్ ఎంత ముఖ్యమో, మనరాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి అమరావతి నిర్మాణం అంతే అవసరమన్నారు పయ్యావుల. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ప్రపంచ స్థాయి మౌలిక నదుపాయాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా అమరావతిని ముంబై, హైదరాబాద్‌తో నరితూగే ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ చేసిన కామెంట్స్ గుర్తు చేశారు. రాజధాని నిర్మాణం కోసం అంత డబ్బులు ఇవ్వలేం... కాబట్టే మూడు రాజధానుల ఏర్పాటు అన్నారన్ని తెలిపారు. రాజధాని వనుల నిర్మాణం కోసం బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదని వివరించారు.కానీ రాజధాని పనులు ప్రారంభం కాబోతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా అమరావతి సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్టు అని మరోసారి పునరుద్ఘాటించారు. తనకు తానే ఆర్థిక వనరులు సంపాదించుకునే ప్రాజెక్టు అమరావతి అని పేర్కొన్నారు. అది నిజమని ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంక్, హడ్కో వంటి ఆర్థిక సంస్థల సహకారంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమరావతికి నిధులు నమకూర్చే ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. దీనితో రాష్ట్ర బడ్జెట్ సహాయం లేకుండానే స్వీయ పెట్టుబడి వనరులు కలిగిన రాజధాని నగర ప్రాజెక్టుగా 'అమరావతి' మారిందన్నారు.

## కోనసీమ మొనాలిసా

మహా కుంభమేళా మొత్తానికి సోషల్ మీడియా వేదికగా సెంట్రాఫ్ అట్రాక్షన్ ఏమైనా ఉందంటే అది పూసలమ్ముకునే మోనాలిసానే... మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో పూసలు అమ్ముకుంటుండగా ఆమె కళ్లకు, ఆమె అందానికి ఫిదా అయిన ఓ వ్యక్తి ఆమె వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు... ఇక ఆ వీడియో ఎవ్వరూ ఊహించలేనంతగా వైరల్ అయ్యి దేశవ్యాప్తంగా ట్రెండ్ అయ్యింది. అంతే కాదు భాషతో సంబంధం లేకుండా మోనాలీసా వీడియోలు సోషల్ మీడియా వేదికలపై చక్కర్లు కొట్టాయి. దీంతో మెయిన్ స్ట్రీమ్ మీడియా నుంచి యూట్యూబ్ ఛానెళ్లు సైతం మోనాలీసా ఇంటర్వ్యూ కోసం ఎగబడ్డారు. వీరే కాదు సాధారణ జనం కూడా ఆమెతో ఫోటోలు దిగేందుకు ఆమెను పోలీసులు దాచాల్సిన పరిస్థితి ఏర్పడిరది.ఆమె చివరకు ట్రైన్ ఎక్కి తమ సొంతూరుకు వెళ్లాల్సి వచ్చింది.. ఆ తరువాత ఆమెను బాలివుడ్ దర్శక నిర్మాత కలిసి చివరకు సినిమాలోకూడా తీసుకున్నారు.. అయితే అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ తీర్థమహోత్సవంలో పూసలు అమ్ముకుంటున్న ఓ బాలికను వీడియో తీసి కోనసీమ మోనాలిసా అంటూ పోస్ట్ చేశాడో యువకుడు.. అయితే ఇప్పుడు ఆయువకుడు కేసుల్లో ఇరుక్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది.కోనసీమ ప్రాంతంలో కాట్రేనికోన మండలం చెయ్యేరులో సత్తెమ్మతల్లి తీర్థమహోత్సవం మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ తీర్థమహోత్సవంలో ముమ్మిడివరానికి చెందిన ఓ బాలిక తల్లితండ్రులకు బాసటగా ఉండేందుకు పూసల దండలు, ఇతర అలంకరణ వస్తువులు అమ్ముతుండగా ముమ్మిడివరంకు చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు కోనసీమ మోనాలీసా అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశాడు. అది బాగా వైరల్ అయ్యింది.. దీంతో కేవలం ఇన్‌స్టాలోనే కాకుండా సోషల్‌మీడియా ఇతర వేదికల్లోనూ ఈ వీడియో గిర్రున తిరగడంతో ఈ అమ్మాయిని గుర్తుపట్టిన వారు ఆమెను ఆటపట్టించడం మొదలు పెట్టారు.ఈ బాలిక ఓ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతుండడంతో తోటి విద్యార్థులు కూడా ఆటపట్టించడం మొదలుపెట్టారు.. దీంతో ఆ అమ్మాయి వాళ్ల అమ్మకు చెప్పడంతో కుటుంబీకుల సలహాతో ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది.. పోలీసుల దర్యాప్తులో ముమ్మిడివరానికి చెందిన దుర్గాప్రసాద్ అనే యువకుడు ఈ వీడియో తీసి ఇన్‌స్టాలో పోస్ట్ చేసినట్లు గుర్తించారు పోలీసులు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తల్లికి వందనం పథకంలో వడపోత

: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ లో అయితే నిధులు కేటాయించారు. అయితే ఈ పథకాలకు సంబంధించి నిధులు సరిపోతాయా? లేవా? అన్నదానిపై చర్చ జరుగుతుంది. ఈ ఏడాది రెండు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని ప్రకటించడంతో బడ్జెట్ లో ఎంత మేరకు నిధులు కేటాయిస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే రెండు పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని, ఇది దేనికి సంకేతమని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను ఈ ఏడాది అమలు చేస్తామని ప్రకటించింది. అన్నదాత సుఖీభవ పథకానికి 6,300 కోట్ల రూపాయలను కేటాయించింది. ఈ పథకం అమలు చేయాలంటే దాదాపు పదివేల కోట్ల రూపాయలు అవసరం కాగా, 6,300 కోట్ల రూపాయలను కేటాయించడం చర్చనీయాంశమైంది. ఇక ఈ పథకాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ చెప్పలేదు. ఈ ఏడాది మాత్రం అమలు చేస్తామని చెప్పారు. అంటే వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి అమలు చేస్తారని భావించాలి. కేంద్ర ప్రభుత్వం జూన్ లేదా జులై నెలలో విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిధులతో పాటు అన్నదాత సుఖీ భవ పథకాన్ని కూడా అమలు చేసే అవకాశాలున్నాయి. రైతులు ఇందుకోసం మరో మూడు నెలలు వెయిట్ చేయాల్సి ఉంటుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇక తల్లికి వందనం కార్యక్రమం ఈ ఏడాది ప్రభుత్వం అమలు చేయనుంది. మే నెల నుంచి అమలు చేస్తామని స్పష్టంగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అయితే ఈ పథకం కింద 9,407 కోట్ల రూపాయల నిధులను మాత్రమే కేటాయించిందంటున్నారు. దాదాపు పదమూడు నుంచి పథ్నాలుగు వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని చెబుతున్నారు. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత తక్కువ స్థాయిలో నిధులు కేటాయించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయని విపక్ష నేతలు అంటున్నారు.. ఈ రెండు పథకాలను ప్రస్తుతం బడ్జెట్ లో కేటాయించిన నిధులతో అమలు చేయాలంటే ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందంటున్నారు. ప్రధానంగా లబ్దిదారుల ఎంపికలోనే జల్లెడ పట్టే అవకాశముంది. స్పష్టమైన అర్హతలతో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉండటమే కాకుండా విద్యార్థుల హాజరు కూడా తల్లికి వందనం పథకంలో తీసుకునే అవకాశముంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద కూడా పీఎం కిసాన్ పథకం పొందే రైతులకు మాత్రమే చెల్లించే అవకాశలున్నాయి. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే జమ చేస్తామని చెబుతుంది కాబట్టి ఆ రకమైన నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇక కౌలు రైతులకు కూడా ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడం శుభపరిణామంగానే చూడాలి.



**మే నెల నుంచి**

మే నెల నుంచి... వచ్చే ఏడాది పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి తల్లికి వందనం పథకాన్ని ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మవొడి పథకం కింద తల్లి ఖాతాలోనే నిధులను జమ చేసేవారు. అయితే చంద్రబాబు నాయుడు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులున్నా వారికి ఈ పథకం వస్తుందని కూడా చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పదే పదే చెప్పారు. గత ప్రభుత్వం మాత్రం అమ్మఒడి ఇంటికి ఒక్కరికే ఈ పథకాన్ని అందించింది.. దీంతో పాఠశాలలు జూన్ నెల నుంచి ప్రారంభం కానున్నాయి. మే నెల నుంచి తల్లికి వందనం కింద నిధులు జమ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రతి వాళ్లు రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు ఉండాల్సి ఉంటుంది. చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పడంతో ఇప్పటికే దీనిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. హాజరు శాతం కూడా 75 శాతం పైన ఉంటేనే గత ప్రభుత్వం అమ్మఒడి పథకం నిధులు విడుదల చేసేది. దానిని ఈ ప్రభుత్వం అలాగే కొనసాగించే వీలుంది. దీంతో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న వారికే ఈ పథకం వర్తింప చేయనున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డు తప్పనిసరి. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా ఈ పథకం వర్తించదని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అయితే త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించనుంది

**కేంద్ర నిధులతో కలిపి...**

న్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. మ్యానిఫేస్టోలో కూడా ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. మూడు విడతలుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆరువేల రూపాయల నిధులకు మరో పథ్నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరు వేల రూపాయలను మూడు విడతలుగా విడతకు రెండు వేల రూపాయల చొప్పున అందచేస్తుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద విడతకు నాలుగు వేల రూపాయలు జత చేసి ఇవ్వనుంది. అంటే కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి ఒక విడతకు ఆరువేల, చివరి విడతకు ఎనిమిది వేల రూపాయల చొప్పున అందనున్నాయి. అయితే వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈసారి విడుదల చేసే నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వేల రూపాయలు జత చేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో మరో సూపర్ సిక్స్ హామీని అమలు పర్చేందుకు సిద్ధమయిందని స్పష్టమయింది

# పాపం.. పోసాని.. నోరు ఎత్తని సినీ ప్రముఖులు



దక్షిణాదిన రాజకీయాలు సినిమాలు ఒకటిగా కలిసిపోయి చాలా దశాబ్దాలే దాటింది. సినిమాల నుండి వచ్చిన ఎంజీఆర్ ఎన్టీఆర్ జయలలిత పవన్ కళ్యాణ్ వంటి వారు ఉన్నత పదవులు అధిరోహించారు. ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులైన వాళ్ళు అయితే చాలామందే ఉన్నారు. జనాల్లో సినిమా వాళ్ళకు ఉండే క్రేజ్ వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ రాజకీయంగా తమకు ఉపయోగపడుతుందని పార్టీలు సినీ రంగంతో వీలైనంత దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తాయి. కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు ఎవరు దీనికి అతీతులు కాదు. అయితే ఈ విషయంలో వైసిపి పూర్తిగా వెనకబడిందనే చెప్పాలి. వైసిపి మద్దతుదారుడుగా ఉన్న పోసాని కృష్ణ మురళి అరెస్టు అయితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా టాలీవుడ్ నుంచి స్పందించలేదు. నిన్న మొన్నటి వరకు అధికారం లో పార్టీకి ఇలాంటి దుస్థితి ఏర్పడడం వెనక స్వయంకృతాపరాధాలే ఉన్న ఎక్కువ ఉన్నాయనే చర్చ నడుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ కోణం లో వైసిపి ఒంటరి అయిపోయిందన్న వాదన బలపడుతోంది స్వయంగా సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ పెట్టిన పార్టీ కావడం టాలీవుడ్ తో ఆద్యంతం మంచి రిలేషన్ మెయింటైన్ చేయడం టిడిపికి స్వతహాగా కలిసివచ్చే బలాలు. సామాజిక వర్గం పరంగా టిడిపి అప్రోచ్ పరంగా టాలీవుడ్ లో టిడిపి కి సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఎంత ఎలా అంటే 2019 ఎన్నికల తర్వాత పూర్తిగా కుదలైపోయింది టిడిపి అనే ప్రచారం జరుగుతున్న సమయంలోనూ కొంతమంది టాలీవుడ్ పెద్దలు స్టార్లు టిడిపి వెంటే ఉన్నారు. అశ్విని దత్ మురళీమోహన్ లాంటి బడా ప్రొడ్యూసర్లు స్వయంగా టిడిపి పార్టీ సభ్యులు. రాఘవేంద్రరావు, బోయపాటి లాంటి వాళ్ళు అయితే టిడిపి కోసం పని చేసిన చరిత్ర కలిగిన వాళ్లు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు చాలామంది ఆయనకు మద్దతుగా మాట్లాడిన వాళ్లే ఉన్నారు. ఎన్టీఆర్ తనయుడు టాలీవుడ్ టాప్ స్టార్ లలో ఒకరైన నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు టాలీవుడ్ లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మెగా ఫ్యామిలీ నుండి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిరంజీవి మొదలుకొని మొత్తం మెగా ఫ్యామిలీ లో హీరోలు అందరూ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు నైతిక మద్దతు ఇస్తున్నారు. పవన్ పిలిస్తే జనసేన వైపు రావడానికి టాలీవుడ్ లో కొంతమంది రెడీగా ఉన్నట్టు ఇంటర్వ్యూలో చెబుతూ ఉంటారు. టాలీవుడ్ నిర్మాత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రస్తుతం జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. అల్లు అర్జున్ తో ఫ్యామిలీకి విభేదాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతున్న బహిరంగంగా రెండు కుటుంబాల హీరోలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న సంఘటనలు ఎప్పుడు ఎదురు కాలేదు. రాజీవ్ గాంధీ రిక్వెస్ట్ రాజకీయాల్లోకి వచ్చిన సూపర్ స్టార్ కృష్ణ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్కు బలమైన సపోర్టుగా నిలిచారు. ఇప్పటికీ పాతకాలం ఆర్టిస్టుల్లో కాంగ్రెస్ సానుభూతిపరులు ఉన్నారు. వైయస్సార్ బతికున్నప్పుడు జయసుధ ప్రజారాజ్యం విలీనమైన తర్వాత చిరంజీవి కాంగ్రెస్ లోనే కొంతకాలం కొనసాగారు. బిజెపిలోనూ సినిమా స్టార్లు బాగానే ఉన్నారు. అయితే ఈ సంఖ్య నార్తులో ఎక్కువ. తెలుగు రాజకీయాల్లోనూ గతంలో కోట శ్రీనివాసరావు లాంటివాళ్లు బిజెపి తరఫున ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరి సైతం సినీ కుటుంబం నుంచి వచ్చినవారే. డైరెక్ట్ గా బీజేపీలో చేరకపోయినా సైదాంతిక పరంగా ఆ పార్టీకి మద్దతు ఇచ్చే సినీ ప్రముఖులు సినీ రంగంలో బాగానే ఉన్నారు.మొదటినుంచి వైసిపి సినీ ప్రముఖులనాకట్టుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. రాజశేఖర్ జీవిత లాంటి వాళ్ళు మొదట్లో వైసీపీలో చేరినా చాలా తొందరగానే బయటికి వచ్చేసారు. అక్కడి వ్యవహారాలు తమకు సూట్ కావని బహిరంగంగానే ప్రకటన ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన మంచు మోహన్ బాబు కూడా కొద్ది కాలానికి దూరం అయిపోయారు. ఇక సినిమా ఇండస్ట్రీ పై జగన్ ప్రభుత్వం అధికారం చెలాయించాలని చూసిందనే విమర్శలు టాలీవుడ్ నుంచి వినబడతాయి. చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లను తన ఇంటి ముందు నడిపించి అవమానించారని ఒక వర్గం ఆరోపిస్తూ ఉంటుంది. సినీ నటుడు పృథ్వి కి ఎస్వీబీసీ చైర్మన్గా పదవి ఇచ్చినా ఆయన ఆరోపణలు ఎదుర్కొని బయటకు వచ్చేసారు. తనపై వైసీపీలో కుట్ర జరిగిందనేది ఆయన వెర్షన్. ప్రస్తుతం జనసేనలో ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఆలీ 2024 ఫలితాలు తర్వాత జగన్ కి బై బై చెప్పేశారు. పార్టీలో చేరకపోయినా మద్దతు దారుడు గా కొనసాగిన పోసాని కూడా ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్టు ఎన్నికల తర్వాత ప్రకటించారు. అప్పట్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబు లోకేషన్ లపై తీవ్రమైన పదజాలంతో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేలా చేశాయి. కానీ విచిత్రంగా టాలీవుడ్ నుంచి ఆయనకు మద్దతుగా ఒక్కరంటే ఒక్కరు కూడా బయటకు వచ్చి మాట్లాడింది లేదు. పోసాని మాట ఎలా ఉన్నా అసలు వైసీపీ పార్టీనే టాలీవుడ్ నుంచి మద్దతు కోల్పోయిందనేది విశ్లేషకులు చెబుతున్న మాట. జగన్ ఫోటో తోటే ఎన్నికల్లో గెలుస్తాం తప్ప వేరే ఎట్రాక్షన్ స్టార్ పవర్ అవసరం లేదంటూ గతంలో వైసీపీ కీలక నేతలు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని టాలీవుడ్కు దూరం చేశాయని సినీ రంగ ప్రముఖులు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం యాంకర్ శ్యామల లాంటి ఒకరిద్దరు మాత్రం వైసీపీతో ఉన్నా ముందు వరుసలో ఉండే స్టార్లెవరూ వైసిపి లో లేరు. నందమూరి, మెగా ఫ్యామిలీ లకు సొంత పార్టీలు ఉన్నాయనుకున్నా ప్రభాస్ మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లైతే రాజకీయాల వాసనే దగ్గరకు రానివ్వరు. స్టార్ల విషయం పక్కన పెట్టి ఇతర ప్రముఖులు వైసిపి వైపు రావడానికి అక్కడి ఉన్న పరిస్థితులు అడ్డుపడుతున్నాయి అన్నది అంతర్గత సమాచారం. సినిమా వాళ్ళతో కలిసి ముందుకు వెళ్లడానికి అనువుగా ఉండాల్సిన సమన్వయం వైసీపీలో లేదనేది ఎక్కువగా వినబడుతున్న మాట. మరి వైసీపీ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకుంటారు లేదో చూడాలి.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# రోజులు వేడుకలు? 66 కోట్ల పుణ్యస్నానాలు

భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ఠ కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు.

మహా కుంభమేళా-2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు.

మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు.మహా కుంభమేళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి.

కుంభమేళా-2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశ్వీరాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.



# స్మోకింగ్ మానేసినా.. గుండె రిపేర్‌కి చాలా టైం పడుతుంది!

స్మోకింగ్ వల్ల కలిగే నష్టాల గురించి సిగరెట్ పెట్టెల మీదే రాసి ఉంటుంది. అది ఎంత హానికరమో తెలిసినా లెక్కచేయకుండా తాగేస్తుంటారు. ఒకవేళ మానేసినా చాలా రోజుల వరకు హెల్త్ మీద దాని ఎఫెక్ట్ ఉంటుంది. అయితే.. అందరూ అది ఊపిరితిత్తుల మీద ఎక్కువ ప్రభావం చూపిస్తుంది అనుకుంటారు. కానీ.. గుండె మీద కూడా ఎఫెక్ట్ ఎక్కువగానే ఉంటుంది. అందుకే గుండె కోలుకోవడానికి ఎంత టైం పడుతుంది? సంవత్సరాల తరబడి స్మోకింగ్ చేసిన డ్యామేజీ నుంచి బయటపడడం సాధ్యమేనా? అని తెలుసుకోవడానికి కార్డియాలజిస్టులు ఈ మధ్యే ఒక రీసెర్చ్ చేశారు.

దక్షిణ కొరియాలో చేసిన ఈ రీసెర్చ్‌లో లైట్ స్మోకర్స్ అంటే తక్కువగా స్మోకింగ్ చేసేవాళ్లు.. మానేస్తే గుండె మళ్లీ మామూలు స్థితికి రావడానికి ఐదు నుంచి పదేండ్లు పడుతుంది అని తేలింది. హెవీ స్మోకర్స్ మానేసిన తర్వాత గుండె పూర్తిగా కోలుకోవడానికి 25 సంవత్సరాల వరకు పడుతుంది. దక్షిణ కొరియాలో 5.8 మిలియన్ల మంది స్మోకర్లను ట్రాక్ చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 8 ప్యాక్ ఇయర్స్ కంటే తక్కువగా పొగ తాగినవాళ్లను లైట్ స్మోకర్లుగా అంతకంటే ఎక్కువ ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లను హెవీ స్మోకర్స్‌గా వేరు చేశారు. ప్యాక్ ఇయర్ అంటే.. ఒక వ్యక్తి రోజులో తాగే సిగరెట్ల ప్యాక్‌ల సంఖ్యను మొత్తం పొగతాగిన సంవత్సరాలతో గుణించి లెక్క కడతారు.

### గుండెపోటుకు..

ఢిల్లీలోని ఏఐఐఎంఎస్‌లోని కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అంబుజ్ రాయ్ ప్రకారం.. "స్మోకింగ్ మానేసిన తర్వాత శరీరంలో దాని ఎఫెక్ట్స్ చాలా కాలం పాటు ఉంటాయి. అవి గుండెపోటుకు దారి తీస్తాయి" కాబట్టి ఎంత తొందరగా మానేస్తే అంత మంచిది. స్మోకింగ్ బాడీ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఇది ధమనుల్లో ప్లాక్(ఫలకం) ఏర్పడటానికి కారణం అవుతుంది. రక్తనాళాల గోడలు దెబ్బతింటాయి. హార్ట్ బీట్ రేట్, బ్లడ్ ప్రెజర్ పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ అని పిలిచే హై డెన్సిటీ లిపోప్రొటీన్ (హెచ్‌డీఎల్) తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ అని పిలిచే లో డెన్సిటీ లిపోప్రొటీన్ (ఎల్‌డీఎల్ )తోపాటు ట్రైగ్లిజరైడ్స్ పెరుగుతాయి. ఎక్కువగా పొగ తాగడం వల్ల రక్తం చిక్కగా మారుతుంది. ఇవన్నీ గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.

### హీలింగ్‌కు ఎక్కువ టైం?

స్మోకింగ్ మానేసిన తర్వాత ఊపిరితిత్తులతోపాటు డ్యామేజీ అయిన అన్ని అవయవాలు తక్కువ టైంలోనే రిపేర్ అవుతాయి. కానీ.. గుండెకు మాత్రమే ఎక్కువ టైం పడుతుంది. పొగ మానేసిన తర్వాత కొద్దిరోజుల్లోనే రక్తంలో నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్ తగ్గిపోతాయి. ఆక్సిజన్ లెవల్స్ పెరుగుతాయి. గుండెకు కూడా ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. కొన్ని నెలల్లోనే ఊపిరితిత్తులు కూడా నయం అవుతాయి. కఫం లాంటివి తగ్గుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండదు. గురక తగ్గుతుంది. చాలామందికి ఇదంతా సంవత్సరంలోనే జరుగుతుంది. కానీ.. గుండె ఆరోగ్యంగా మారడానికి మాత్రం ఐదేండ్లు పడుతుంది. అందుకే "స్మోకింగ్ మానేసినా హెల్త్‌ని నెగ్లెక్ట్ చేయకూడదు. తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఊబకాయం లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. బీపీ, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ చెక్ చేసుకుంటూ కంట్రోల్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇలా జాగ్రత్తలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల రిస్క్ తగ్గుతుంది" అంటున్నారు డాక్టర్ అంబుజ్ రాయ్.

### రెట్టింపు ప్రమాదం

ఈ స్టడీ ముఖ్యంగా 45.8 సంవత్సరాల సగటు వయస్సు ఉన్న మగవాళ్లపై చేశారు. వాళ్లను సగటున 4.2 సంవత్సరాలు ట్రాక్ చేశారు. వాళ్లలో చాలామందికి స్మోకింగ్ మానేసిన తర్వాత కూడా హార్ట్ ఎటాక్స్, స్ట్రోక్స్, హార్ట్ ఫెయిల్యూయర్ లాంటి సమస్యలు వచ్చాయి. గతంలో విపరీతంగా స్మోకింగ్ చేయడమే అందుకు కారణమని డాక్టర్లు తేల్చారు.

అసలు సిగరెట్లు తాగని వాళ్లతో పోలిస్తే.. 30 ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం రెట్టింపు ఉంటుందని తెలిసింది. కాబట్టి స్మోకింగ్ మానేసిన వెంటనే ఆరోగ్యం బాగుపడుతుంది అనుకోవడం ఒక అపోహ మాత్రమే అని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. కొందరికి పూర్తిగా కోలుకోవడానికి కొన్ని దశాబ్దాలు కూడా పట్టొచ్చు.

### మానేయడం కాస్త కష్టమే కానీ..

సిగరెట్ అలవాటును మానుకోవడం అంత ఈజీ కాదు. కానీ.. కుదరని పని కూడా కాదు. సిగరెట్‌లోని నికోటిన్ మెదడులోని ప్లెజర్ సెంటర్స్ మీద పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ తాగితే రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది. అందుకే మానేసిన కొత్తలో చాలామందికి చిరాకు, ఆత్రుత, నిరాశ లాంటివి వస్తుంటాయి. ముఖ్యంగా మొదటి వారంలోనే ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నాళ్లకు క్రమంగా తగ్గుతాయి. సిగరెట్ తాగాలనే కోరికను అదుపులో పెట్టుకోవడానికి ప్యాచెస్, గమ్స్ లాంటి నికోటిన్ రీప్లేస్‌మెంట్లను తీసుకోవాలి. ఇవి క్రేవింగ్స్‌ని తగ్గించడంలో సాయం చేస్తాయి. బాగా నీళ్లు తాగాలి. ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయాలి.

### సైకలాజికల్ ట్రిగ్గర్స్

స్మోకింగ్ చేసేవాళ్లలో చాలామంది సిగరెట్‌ని వాళ్ల డైలీ రొటీన్ లో భాగం చేసుకుంటారు. అంటే.. కాఫీతోపాటు లేదంటే లంచ్ చేసిన వెంటనే సిగరెట్ తాగుతారు. అలాంటివాళ్లు సిగరెట్ తాగకపోతే రోజంతా ఏదో వెలితిగా ఫీల్ అవుతుంటారు. ఇలాంటి సైకలాజికల్ ట్రిగ్గర్లు ఉన్నవాళ్లకు సిగరెట్ మానేయడం కాస్త కష్టమవుతుంది.

వాళ్లు తమ అలవాట్లను మార్చుకోవాలి. కాఫీతో పాటు సిగరెట్ తాగే అలవాటు ఉంటే కాఫీ మానేసి టీ తాగడం అలవాటు చేసుకోవాలి. లంచ్ తర్వాత అలవాటు ఉన్నవాళ్లు లంచ్ చేసిన వెంటనే ఏదో ఒకటి నమలాలి. లేదంటే వాకింగ్ చేయాలి. సిగరెట్ తాగడం మానేసినవాళ్లు.. ఆ అలవాటు ఉన్నవాళ్లకు కొన్నాళ్లపాటు కాస్త దూరంగా ఉండాలి. దానివల్ల టెంప్టేషన్ తగ్గుతుంది.

### ఒత్తిడిని ఎదుర్కోవటానికి..

సాధారణంగా చాలామంది 'స్ట్రెస్ నుంచి బయటపడేందుకే సిగరెట్ తాగుతున్నా'మని చెప్తుంటారు. కొంతవరకు అది కూడా వాస్తవమే. నికోటిన్ వల్ల కాసేపు సంతోషంగా ఉంటారు. కానీ.. స్ట్రెస్ నుంచి బయటపడేందుకు సిగరెట్‌కంటే బెస్ట్ ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. క్రియేటివ్ హాబీస్, ఎక్సర్‌సైజ్, మెడిటేషన్ లాంటివి కూడా స్ట్రెస్‌ని దూరం చేస్తాయి. ఫిజికల్ యాక్టివిటీ వల్ల ఎండార్ఫిన్లు విడుదల అవుతాయి. దానివల్ల మూడ్ బూస్ట్ అవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది.

### ధూమపానం ఆరోగ్యానికి హానికరం..

అని అందరికీ తెలుసు. అయినా.. ఎంతోమంది సిగరెట్లు తాగుతూనే ఉన్నారు. వాళ్లలో 'ఏదైనా సమస్య వచ్చినప్పుడు మానేద్దాం లే' అనుకునేవాళ్లు కొందరైతే.. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్ చేస్తాం. వయసు మీద పడిన తర్వాత మానేద్దాం లే' అనుకునేవాళ్లు ఇంకొందరు. వాస్తవానికి ఇలాంటివాళ్లకు తెలియని విషయం ఏంటంటే.. సిగరెట్ మానేసిన వెంటనే పరిపూర్ణ ఆరోగ్యవంతులైపోరు. ముఖ్యంగా అది గుండెకు చేసిన డ్యామేజీ నుంచి కోలుకోవడానికి చాలా టైం పడుతుంది.

### ఊపిరితిత్తుల మీద..

నికోటిన్ శ్వాసనాళాల(బ్రోనికల్ ట్యూబ్స్)ని విస్తరించే ఒక రిలాక్సెంట్‌గా పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ మానేసినప్పుడు ఊపిరితిత్తులు కుంచించుకుపోయినట్లు అనిపిస్తుంటుంది. దానివల్ల ఊపిరి తీసుకోవడంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అది హైపర్‌వెంటిలేషన్‌కు దారితీస్తుంది. కానీ.. వాటన్నింటినీ తట్టుకుంటే.. ఊపిరితిత్తులు హీల్ అవుతాయి. వాటికవే రిపేర్ చేసుకుంటాయి. కొన్నేండ్ల నుంచి సిగరెట్ అలవాటు ఉన్నవాళ్లు తరచుగా కఫంతో దగ్గుతుంటారు. కఫం ఎక్కువై కొన్నిసార్లు శ్వాసనాళాల్లో అడ్డుపడుతుంటుంది. అలాంటప్పుడు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. కానీ.. సిగరెట్ మానేస్తే.. ఈ సమస్య నుంచి కూడా తక్కువ టైంలోనే బయటపడతారు. యాక్టర్ షారుఖ్ ఖాన్ ఒకప్పుడు రోజుకు 100 సిగరెట్లు తాగేవాడు. తప్పని తెలిసినా ఆ అలవాటును మానుకోలేకపోయాడు. కానీ.. తన 59వ పుట్టినరోజును అభిమానులతో కలిసి జరుపుకున్నప్పుడు "నేను ఇకపై స్మోకింగ్ చేయను" అని ప్రకటించాడు. అప్పటినుంచి సిగరెట్ ముట్టుకోవడం లేదు. అంటే.. కాస్త కష్టపడితే ఎవరైనా సిగరెట్ మానేయొచ్చు.

# ఇన్‌స్పైర్ చేస్తున్న అనూకి

ఈ మధ్యకాలంలో నేచర్‌తో కాస్త సమయం గడిపేవాళ్లు తక్కువ ఉండొచ్చు. కానీ, నేచర్ అంటే ఇష్టం ఉండని వాళ్లు మాత్రం ఉండరు. అందుకే ప్రకృతి ప్రేమికులే కాదు.. ప్రతి ఒక్కరూ నేచర్‌ని కాపాడాలి. "పర్యావరణంలో జరిగే మార్పులు నాశనానికి దారితీయకుండా అడ్డుకోవాలి. ఇది మన అందరి బాధ్యత. అయినా కొంతమందే దీన్ని ఆచరిస్తుంటారు. కానీ, పర్యావరణ పరిరక్షణను ఆదమరిస్తే భవిష్యత్తులో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంతో నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇప్పటికైనా మేలుకోండి... పర్యావరణాన్ని రక్షించండి" అని స్వీట్, క్యూట్ వార్నింగ్ ఇస్తున్నాయి అనూకి క్యారెక్టర్స్. అనూకి.. అంటే ఒకటి కాదు రెండు పాత్రలు. అందులో ఒకటి అమ్మాయి, మరొకటి అబ్బాయి. గ్రీన్‌ల్యాండ్, కెనడా, అమెరికాల్లోని ఆర్కిటిక్ ప్రాంతాల్లో నివసించే స్వదేశీ ప్రజల సమూహం (ఇన్యూట్స్) నుంచి ఇన్‌స్పైర్ అయిన క్యారెక్టర్స్ ఇవి. పర్యావరణంలో జరిగే మార్పులు, వాటి వల్ల వచ్చే సమస్యలని తెలియజెప్పడానికే ఈ పాత్రలు క్రియేట్ చేశారు. పర్యావరణ మార్పుల కారణంగా మంచు కరిగిపోతుండడంతో భూమిని జాగ్రత్తగా చూసుకోవాలనే సంకల్పంతో వరల్డ్ మొత్తం ట్రావెల్ చేస్తూ ఇన్‌స్పైర్ చేస్తుంటాయి.గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ ఛేంజ్ వల్ల మొదట ఇబ్బందులు పడేది అక్కడి ప్రజలే. కాబట్టి ఆ విషయాన్ని ప్రపంచానికి చెప్పడానికి ఈ క్యారెక్టర్స్ ఎంటర్‌టైన్ చేస్తూ చెప్తాయి. ఎలాగంటే.. తెల్లని మంచుగడ్డను పోలినట్టు ఉండే రెండు క్యారెక్టర్స్ పాటలు పాడుతూ, డాన్స్ చేస్తూ మెసేజ్ ఇస్తాయి. అలాగే ఫ్రెండ్‌షిప్ గురించి స్టోరీలు కూడా చెప్తాయి.



తద్వారా ఎన్విరాన్‌మెంట్ సమస్యలపై ప్రజలకు అవేర్‌నెస్ కల్పించడానికి ప్రయత్నిస్తాయి.

అనూకి.. డిఫరెంట్ వెర్షన్‌లలో వస్తుంది. వాటి లోపల అమర్చిన లైటింగ్ వల్ల రాత్రిపూట మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

ఇంతకీ వీటిని క్రియేట్ చేసిన ఆర్టిస్టులు ఎవరంటే.. మొయెట్ బేటిల్, డేవిడ్ పాసెగాండ్ అనే ఫ్రెంచ్ డిజైనర్లు. వీళ్లిద్దరూ 2000లో ఇంటరాక్టివ్ డిజైన్ కంపెనీ 'అనూకి'ని స్థాపించారు. మొయెట్, గ్రాఫిక్ డిజైనర్, డేవిడ్ యానిమేటర్ స్కిల్ ఉన్న డిజిటల్ హ్యాండీమాన్. వీళ్లు ఎకోల్ సుపీరియర్ డి డిజైన్ ఇండస్ట్రీ నుంచి డిగ్రీ పొందారు.

# కింగ్ డమ్ గురి తప్పేదేలేదంతే..!



ఆకాంక్ష శర్మ ప్రో లాగా ఎలాంటి రూపాన్ని అయినా తీయగలదు




ఫ్యామిలీ స్టార్ తో టార్గెట్ మిస్ అవ్వడంతో రాబోతున్న కింగ్ డమ్ సినిమాతో కచ్చితంగా హిట్ కొట్టాలని ఫిక్స్ అయ్యాడు విజయ్ దేవరకొండ. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కింగ్ డమ్ సినిమా టీజర్ తోనే సినిమా రేంజ్ ఏంటన్నది చూపించారు. టీజర్ తోనే దేవరకొండ ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. కింగ్ డమ్ కథపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నా సినిమా విజయ్ మార్క్ మాస్ ట్రీట్ అందించబోతుందని అర్థమవుతుంది.

విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమాలో ఆడియన్స్ కు కావాల్సిన అంశాలన్నీ ఉన్నట్టు తెలుస్తుంది. శాంపిల్ గా వచ్చిన టీజర్ లోనే ఇది చాలా పెద్ద కథ అన్నట్టుగా చెప్పిన డైరెక్టర్ విజయ్ దేవరకొండ ఎనర్జీని ఫుల్లుగా వాడేసినట్టు తెలుస్తుంది. విజయ్ కూడా కొన్నాళ్లుగా సరైన సినిమా పడక కెరీర్ లో వెనకపడి ఉన్నాడు. అందుకే కింగ్ డమ్ తో సాలిడ్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు. జెర్సీ తో తెలుగులోనే కాకుండా బాలీవుడ్ లో కూడా ప్రేక్షకులను అలరించిన గౌతం తిన్ననూరి నెక్స్ట్ కింగ్ డమ్ తో తన సత్తా చాటాలని చూస్తున్నాడు. ఐతే కింగ్ డమ్ వరల్డ్ చాలా భారీగా ఉండబోతుందని అర్థమవుతుంది. అందుకే ఈ సినిమా నిర్మాత నాగ వంశీ సినిమా గురించి ఎప్పుడు చెప్పినా ఒక రేంజ్ లో అంచనాలు పెరిగేలా చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కూడా కింగ్ డమ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. ఈ సినిమాతో మరోసారి 100 కోట్ల గురి పెట్టుకున్నట్టు తెలుస్తుంది. దేవరకొండకు ఉన్న యూత్ ఫాలోయింగ్ కి కరెక్ట్ సినిమా పడితే ఆ రేంజ్ ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. కానీ ఎందుకో అలాంటి సినిమా పడటానికి లేట్ అవుతూ వచ్చింది. ఐతే కింగ్ డమ్ టీజర్ చూసిన ఫ్యాన్స్ ఇది కదా అసలైన సినిమా ఇన్నాళ్లు దీని కోసమే కదా ఎదురుచూస్తుంది అని అనుకున్నారు. మరి విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ కోరుతున్న సూపర్ హిట్ ఈ సినిమా ఇస్తుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ సరసన భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తున్నారని తెలిసిందే.

## పర్పుల్ పర్ఫెక్షన్: తమన్నా భాటియా స్టయిల్‌లో స్టన్‌లు



# తమన్నా ఇంకా తగ్గేదేలే!




ఈమధ్య కాలంలో మిల్కీ బ్యూటీ తమన్నా కాస్త బొద్దుగా అయిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. బొద్దుగా ఉన్నా ముద్దుగా ఉంది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.

సోషల్ మీడియా కామెంట్స్‌కు చెక్ పెడుతూ తన కొత్త రూపంతో తమన్నా సర్‌ప్రైజ్ చేసింది. ఎప్పటిలాగే తమన్నా తన అందమైన ఫోటోను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఈసారి అల్ట్రా మోడ్రన్ లుక్‌లో ప్లీజ్ గో అవే అని రాసి ఉన్న టీ షర్ట్ ను ధరించింది. స్టైలిష్ కళ్ల అద్దాలను ధరించిన ముద్దుగుమ్మ తమన్నా గతంతో పోల్చితే ఇప్పుడు మరింత స్టైలిష్‌గా అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా వయసు పెరుగుతున్నా, ఇండస్ట్రీలోకి వచ్చి ఇరవై ఏళ్లు దాటినా కూడా అందం విషయంలో తగ్గేదిలేదు అన్నట్లుగా ఆకట్టుకుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

మిల్కీ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే ఓదెల 2 సినిమా ప్రస్తుతం రూపొందుతోంది. ఇటీవలే ప్రయాగ్ రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో ఓదెల 2 సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్‌లో తమన్నా నట విశ్వరూపం చూపించింది. సినిమాలో ఓ రేంజ్‌లో తమన్నా తన నటనతో మెప్పించే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు తమన్నా ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. ఓదెల వంటి సినిమాలు మాత్రమే కాకుండా గ్లామర్ పాత్రలు చేయాలని, ఐటెం సాంగ్స్ చేయాలని తమన్నా అభిమానులు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. రాబోయే ఐదేళ్లలో తమన్నా బిజీగానే కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాల కాలం అవుతుంది. టాలీవుడ్‌లో ఈ అమ్మడు ఏ స్థాయిలో సినిమాలు చేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లోని దాదాపు అందరు సీనియర్ స్టార్ హీరోలు, యంగ్ స్టార్ హీరోలతో సినిమాలు చేసిన తమన్నా ఈమధ్య కాలంలో సినిమాల పరంగా కాస్త స్లో అయింది. అయితే వెబ్ సిరీస్‌లు, ఇతర షోలో, ఐటెం సాంగ్స్‌తో ఎప్పుడూ బిజీగానే ఉంటుంది. ప్రస్తుతం 'ఓదెల 2' సినిమాలో నటిస్తున్న తమన్నా బాలీవుడ్‌లోనూ బిజీగా ఉంది. ఇండస్ట్రీలోకి వచ్చి ఇన్నాళ్లు అయిన తర్వాత కూడా బిజీగా తమన్నా ఉండటానికి కారణం ఆమె అందం.తమన్నా అందం కారణంగానే రెగ్యులర్‌గా సినిమాల్లో ఆఫర్లు వస్తూ ఉంటాయని, ఆమెకు ఏదో ఒక ప్రాజెక్ట్ చేతిలో ఉంటుందని అంటు ఉంటారు. గ్లామర్ పాత్రల్లోనే కాకుండా డీ గ్లామర్ పాత్రల్లోనూ తమన్నా నటించి మెప్పించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈమధ్య కాలంలో మిల్కీ బ్యూటీ తమన్నా మరింత స్టైలిష్‌గా కనిపిస్తుందని, గతంతో పోల్చితే తమన్నా మరింత అందంగా కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు అంతా కామెంట్స్ చేస్తున్నారు.